రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఉపాధ్యాయులకు, నా పూర్వ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు మా శ్రేయోభిలాషులకు  నా నమస్కారములు!

1. నా పేరు డాక్టర్ కొసరాజు కోటేశ్వరరావు( Dr.KKR). రెండు తెలుగు రాష్ట్రాల్లో నేను గత 48 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉన్నాను. అలాగే స్కూల్స్ మరియు కాలేజీలను నడుపుచున్నాను.

2. వేలాది మంది నా పూర్వ విద్యార్థులు విదేశాలలో, అంతకంటే ఎక్కువ మంది ఇండియాలో ఉన్నతమైన స్థానాల్లో ఉద్యోగం ,వ్యాపారం ,పరిశ్రమల రంగాల్లో భాగస్థిరపడి ఉన్నారు నేను నా జీవితంలో సాధించిన ముఖ్యమైన విషయం ఇదే.

3.2023 సంవత్సరంలో నేను "డాక్టర్ కేకేఆర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్ట్" అనే సంస్థను స్థాపించాను. కులమత ప్రసక్తులు లేకుండా సంఘంలోని నిరుపేద విద్యార్థులకు సుమారు పది సంవత్సరాలు పాటు ఉచిత విద్యను అందిద్దామని ఈ ట్రస్టు నెలకొల్పాను. మొదటి ఐదు సంవత్సరాలు అనగా 8వ తరగతి, 9వ తరగతి, పదవ తరగతి మరియు ఇంటర్ రెండేళ్లు నా దగ్గరే ఉండి చదువుకుంటారు. ఆ తర్వాత మరో ఐదు సంవత్సరాలు బ్యాంక్స్ ఇచ్చే ఎడ్యుకేషన్ లోన్స్ ద్వారా చదువు కొనసాగిస్తారు.

4.250 మంది ఆడపిల్లలు,250 మంది మగ పిల్లలు ఈ ట్రస్ట్ లో చదువుకుంటారు. ప్రతి సంవత్సరం 50 మంది ఆడపిల్లలను, 50 మంది మగ పిల్లలను  రెండు టెస్టుల ద్వారా సెలెక్ట్ చేసుకుని వీరికి మొదట ఐదు సంవత్సరాలు ఐఐటి ఫౌండేషన్ తో చదువు బాధ్యతలను ఈ ట్రస్ట్ తీసుకుంటుంది. ఐదు సంవత్సరాలలో ఈ ట్రస్ట్ పిల్లలు సుమారు 500 మందికి నేను సుమారు నాలుగు నుండి ఐదు కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ఖర్చు చేయాల్సి ఉంటుంది. నేను దిగు మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చాను. నాకు ఈరోజు ఇంత డబ్బు ఖర్చు చేయగల శక్తిని ఇచ్చింది నా పూర్వ విద్యార్థులు మరియు నాపై విశ్వాసం ఉంచి నా దగ్గర పిల్లలను చేర్చిన ఆ విద్యార్థుల తల్లిదండ్రులు లక్షల్లో ఉన్న ప్రతి ఒక్కరికి నా ఉన్నతలో వారి ప్రమేయం ఉన్నది.

5. నాకు ఈ స్థానాన్ని కల్పించిన ఈ సొసైటీ కి మరి ముఖ్యంగా నిరుపేద పిల్లలకు ఈ ఉచిత విద్యా కార్యక్రమాన్ని ఈ ట్రస్టు ద్వారా" గివింగ్ బ్యాక్ టు సొసైటీ "అనే భావనతో ఎవరు నుండి ఒక రూపాయి కూడా ఆశించకుండా ఈ ట్రస్ట్ ను నడపడానికి సంకల్పించాను.

6.2023 జూలై నుండి 41 మంది ఆడపిల్లలకు ఆగిరిపల్లి లోని హ్యాపీ వాల్యూ స్కూల్ ప్రక్క క్యాంపస్ లో,40 మంది మగ పిల్లలు గుంటూరులోని మా డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ హాస్టల్ క్యాంపస్లో మొదటి బ్యాచ్ పిల్లలకు క్లాసులు మొదలుపెట్టి 8, 9 వ క్లాసులో వీరికి అడ్మిషన్ ఇచ్చి ఐఐటి ఫౌండేషన్ మరియు రెగ్యులర్ సిలబస్ కూడా కవర్ చేస్తూ పాఠాలు చెబుతున్నాము.

7. వీరందరి లక్ష్యం ఒక్కటే IIT,NIT,IIIT,BITS,JNTU, MEDICAL కాలేజీల వంటి ప్రతిష్ఠాత్మకమైన ప్రొఫెషనల్ సంస్థల లో అడ్మిషన్ సాధించడం, డిగ్రీ పొంది తద్వారా మంచి ఉద్యోగాన్ని సంపాదించడం మరలా పేదరికం వారి ధరిని చేరకుండా ఒక్క చక్కని జీవితానికి బాట ఏర్పరచుకోవడం.

8. ఇప్పుడు 2024 వ సంవత్సరానికి గాను రెండో బ్యాచ్ 50 మంది ఆడపిల్లలు,50 మంది మగ పిల్లల ను తీసుకోవడానికి టెస్టులు పెడుతున్నాము. 6th,7th,8th,9th చదవబోయే నిరుపేద విద్యార్థులు ( వచ్చే విద్యా సంవత్సరంలో) ఈ ట్రస్టు నిర్వహించే పరీక్షకు అర్హులు. వీరికి చదువుపై ఆసక్తి ఉండాలి, ఫోకస్తో శ్రద్ధగా క్లాసులలో పాఠం విని,ఇష్టపడి, కష్టపడి చదివే దీక్ష ఉండాలి.

9) TEST-1 :  11-01-2024 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ అలాగే 12-01-2024 న తెలంగాణ రాష్ట్రంలోనూ డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్లో ఏ బ్రాంచ్ లో నైనా , అలాగే కొన్ని నిర్దేశించిన పరీక్షా కేంద్రము లలో ఉదయం 10.00 గంటలకు ఉంటుంది. పరీక్ష వ్యవధి 90 నిమిషాలు. ప్రశ్నాపత్రం తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో ఉంటుంది. ఈ మొదటి టెస్ట్ మార్కుల ఆధారంగా 400 మంది ఆడపిల్లలను, 400 మంది మగ పిల్లలను సెలెక్ట్

చేస్తారు. ఈ మొదటి టెస్ట్ మిస్ అయిన వారు కానీ ఇంకా బాగా రాద్దామని బాగా ప్రిపేర్ అయిన వారు ఇదే టెస్టు-1 ను తిరిగి 05-05-2024 న అదే పరీక్షా కేంద్రంలో మరల ఎగ్జామ్ రాయవచ్చు.

టెస్ట్-1 ద్వారా ఎంపిక చేయబడిన 400 మంది ఆడపిల్లలు, మరియు 400 మంది మగ పిల్లలకు, 15 రోజులపాటు మా హాస్టల్ లో జరిగే టెస్ట్-2 కోసం ట్రైనింగ్కి 20-05- 2024 న హాస్టల్ కు లగేజ్ తో పాటు రావాలి.ఆడపిల్లలు కృష్ణాజిల్లా గూడవల్లి లోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ హాస్టల్కు, మరియు మగ పిల్లలు గుంటూరులోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ హాస్టల్ క్యాంపస్ కు రావాలి. మేము 15 రోజులు పాటు ట్రైనింగ్ ఇచ్చి వీరిని బాగా ప్రిపేర్ చేయించి వీరికి ఎగ్జామ్ నిర్వహిస్తాము(TEST-2).

ఈ టెస్ట్-2 లో వచ్చిన మార్కులు ఆధారంగా 50 మంది ఆడపిల్లలను, 50 మంది మగ పిల్లలను సెలెక్ట్ చేసుకుంటాము.

ఇలా సెలెక్ట్ చేసుకున్న ఆడపిల్లలను ఆగిరిపల్లి లోని డాక్టర్ కేకేఆర్ హ్యాపీ వాలి స్కూల్ క్యాంపస్లు ఈ పిల్లల కోసం నూతనంగా కట్టపడుతున్న ట్రస్ట్ భవనంలో ఉచిత విద్య అందిస్తాము. అలాగే మగ పిల్లలకు గుంటూరు నందు ఉన్న డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ క్యాంపస్ లో 8,9 మరియు పదో తరగతి వరకు చదివి ఆ తదుపరి వీరు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరంల కొరకు ఆగిరిపల్లిలోని హ్యాపీ వాలీ స్కూల్ ఆవరణలో వీరికి కోసం ఏర్పాటు చేయబడిన ట్రస్ట్ బిల్డింగ్ లో ఉచిత విద్యను అందిస్తాము.

10. ఈ నా విన్నపమును చదువుతున్న ఉపాధ్యాయులు కానీ ,నా పూర్వ విద్యార్థులు కానీ,వారి తల్లిదండ్రులు కానీ, ఇతరులు ఎవరైనా చేయవలసింది,నేను మిమ్మల్ని కోరుచున్నది ఒకటి

మీ బంధువుల్లో కానీ, స్నేహితుల్లో కానీ, తెలిసిన వారిలో గాని, ఎవరైనా నిరుపేద పిల్లలు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి ఈ ట్రస్ట్ గురించి చెప్పి ఈ టెస్ట్-1 కు పంపిస్తే చాలు. నాకు మీ మాట సహాయం చాలు.ఈ మెసేజ్ మీ గ్రూపులో ఉన్న మీ స్నేహితులందరికీ బంధువులందరికీ పంపించి ఈ నా విన్నపాన్ని మరి కొంతమందికి చేరే సహాయం చేయగలరని మిమ్మల్ని అందరిని మరీ మరీ కోరుతున్నాను.

" మనం ఇతరులకు మంచి చేసిన, చెడు చేసిన అది ఏనాటికైనా ఎన్నోరెట్లు అయ్యి తిరిగి మనల్ని చేరుతుంది".This is the law of nature. ఇది ప్రకృతి ధర్మం.

ఇది నమ్మిన నేను ఈ ట్రస్ట్ పెట్టాను. ఈ ట్రస్ట్ కు దీనిలో వందల మంది నిరుపేద విద్యార్థులకు మీ అభినందనలు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ.

ఇట్లు,

నమస్కారములతో,

డాక్టర్ కేకేఆర్( ఫౌండర్ చైర్మన్)

డాక్టర్ కేకేఆర్ ఫ్రీ ఎడ్యుకేషన్ ట్రస్ట్

శ్రీ గౌతమ్ ఎడ్యుకేషన్ సొసైటీ విజయవాడ.

మరింత సమాచారం కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

9160100205,9390507603,7799979746,7799979747,7799979748,7799979749.